# రామాయణం-మహాభారతం

# పోలికలు




: వ్యాఖ్యాత :

**“అభినవ వ్యాస“,“జ్ఞానప్రపూర్ణ“**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు** *B.Sc(Ag)*

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

*Website : WWW.SRICHALAPATHIRAO.COM*

*Email : care@srichalapathirao.com*

*Contact : +91 88855 39770 / +91 98862 65225*

# రామాయణం-మహాభారతం పోలికలు

*(1a) 24వేల శ్లోకాలతో రామాయణమహాకావ్యాన్ని రచించాడు వాల్మీకి.*

*(1b) 24వేల శ్లోకాలతో కురుపాండవ కధను వ్రాసి 76000 శ్లోకాలతో 1000 ఉపాఖ్యాలను కలిపి లక్షశ్లోకాల గ్రంధంగా భారతాన్నందించాడు వ్యాసుడు.*

*(2a) వాల్మీకి మధ్యలో మహర్షి అయ్యాడు.*

*(2b) వ్యాసుడు పుట్టుకతోనే మహాజ్ఞాని.*

*(3a) రామాయణంలో చివరలో వాల్మీకి పాత్ర ఉంటే –*

*(3b) మహాభారతంలో మొదటి నుండి చివరి వరకు వ్యాసుని పాత్ర ఉన్నది.*

*(4a) రామాయణం జరగక ముందే వ్రాశాడు వాల్మీకి.*

*(4b) మహాభారతం జరిగిన తర్వాతే వ్రాశాడు వ్యాసుడు. ఐతే చివరి 4 పర్వాలు జరగబోయే వాటిని వ్రాశాడు.*

*(5a)* అయోధ్య ప్రభువుల వారసులైన లవకుశులను వాల్మీకి పెంచి విద్యలు చెబితే -

*(5b)* హస్తిన ప్రభువుల వారసులైన ధృతరాష్ట్ర పాండు కుమారులకు జన్మనిచ్చినవాడు వ్యాసుడు.

*(6a)* రామాయణాన్ని స్వయంగా వాల్మీకి రచిస్తే –

*(6b)* భారతాన్ని వ్యాసుడు గణపతి చేత వ్రాయించాడు.

*(7a)* వాల్మీకి వ్రాసింది ఒక్క రామాయణమే. –

*(7b)* వ్యాసుడు బహు గ్రంథకర్త.

*(8a)* రామాయణంలో అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని చక్కగా చూపారు. అలాగే అన్నదమ్ముల మధ్య ద్వేషాన్నీ చూపారు.

*(8b)* భారతంలో కూడా అన్నదమ్ముల మధ్య అనుబంధాన్నీ చూపారు. ద్వేషాన్నీ చూపారు. ( కురు పాండవుల మధ్య )

*(9a)* భార్యా భర్తల మధ్య అన్యోన్యతను రామాయణంలో చూపితే -

*(9b)* అన్యోన్యతనే గాక భార్య అభిప్రాయాలను గౌరవించటం భారతంలో చూపారు.

***(10a)*** **రామాయణ యుద్ధంలో రాముడు స్వయంగా యుద్ధం చేస్తే –**

***(10b)*** **భారత యుద్ధంలో కృష్ణుడు ఆయుధం పట్టలేదు - యుద్ధం చేయలేదు.**

***(11a)*** **అరణ్య వాసాన్ని రామాయణంలో చూపితే**

***(11b)*** **అరణ్య అజ్ఞాత వాసాలను భారతంలో చూపారు.**

***(12a)*** **రామునికి ఒక్కతే భార్య –**

***(12b)*** **కృష్ణునికి అష్ట భార్యలు.**

***(13a)*** **పరస్త్రీలను ఎత్తుకుపోవటం రామాయణంలో చూపితే-**

***(13b)*** **ఎత్తుకుపోవటమే గాక, బలాత్కార, వస్త్రాపహరణ పయత్నాలను భారతంలో చూపారు. (ఎత్తుకుపోవడం – సైంధవుడు; బలాత్కరించడం – కీచకుడు; వస్త్రాపహరణ – దుశ్శాసనుడు)**

***(14a)*** **తమ్ముడితో యుద్ధానికి వెళ్ళేటప్పుడు తార వాలిని నిరోధించే ప్రయత్నం చేస్తే –**

***(14b)*** **రాయబారానికి వెళ్ళే శ్రీ కృష్ణునితో ద్రౌపది యుద్ధానికి పురికొల్పుతూ ఆవేశంగా మాట్లాడింది.**

***(15a)*** **వాలి వధ సమయంలో తార రాముని నిలదీస్తే –**

***(15b)*** **వస్త్రాపహరణ సమయంలోను, కీచక బలాత్కార సమయంలోను ద్రౌపది - పెద్దలు, గురువులు, కుల వృద్ధులు, పండిత పామరులతో కూడిన రాజసభలను నిలదీసింది.**

***(16a) 7*** **కాండలు -** ***7*** **రోజుల యుద్ధం రామాయణం**

***(16b) 18*** **పర్వాలు -** ***18*** **రోజుల యుద్ధం భారతం.**

***(17a)*** **మంధర చెప్పుడు మాటలు విని - చెడ్డ - కైకేయి మనకు రామాయణంలో కనిపిస్తుంది.**

***(17b)*** **శకుని చెడ్డ మాటలు విని - చెడ్డ - దుర్యోధనుడు మనకు భారతంలో కనిపిస్తాడు.**

***(18a)*** **పర స్త్రీ వ్యామోహంతో పుత్ర, మిత్ర, బాంధవ పరివార సహితంగా రావణుడుసర్వనాశనమైపోవటం రామాయణంలో చూస్తాం.**

***(18b)*** **పరధనం మీద వ్యామోహంతో పుత్ర, మిత్ర, బాంధవ పరివారసహితంగా దుర్యోధనుడు సర్వనాశనమైపోవటం భారతంలో చూస్తాం.**

***(19a)*** **సాధారణ మానవుడిలాగా పుట్టి, పెరిగి, ప్రవర్తించాడు భగవంతుడు రామునిగా - రామాయణంలో**

*(19b)* అసాధారణ వ్యక్తిగా - మహామహిమాన్వితుడుగా పుట్టి పెరిగి, వ్యవహరించాడు భగవంతుడు కృష్ణునిగా భారతంలో.

*(20a)* రామాయణంలోని రాయబారి హనుమంతుడు కొత్త ప్రదేశంలో కొత్త వ్యక్తులతో వ్యవహరించాల్సి వచ్చింది.

*(20b)* భారతంలో శ్రీకృష్ణునికి పాత ప్రదేశం - పాత వ్యక్తులతో వ్యవహారం.

*(21a)* ఆంజనేయుడు లంకకు వెళ్ళాలంటే సముద్రాన్ని దాటాలి.

*(21b)* శ్రీ కృష్ణుడు హస్తినకు హాయిగా ప్రయాణం.

*(22a)* రామబాణం తిరుగులేనిది.

*(22b)* కృష్ణుని సుదర్శనం తిరుగులేనిది.

*(23a) 14000* రాక్షసులను రాముడొక్కడే సంహరించాడు.

*(23b)* ఉత్తర గోగ్రహణంలో అర్జునుడొక్కడే.

*(24a)* రాముడు ఆచరించి ఆదర్శ పురుషుడయ్యాడు.

*(24b)* కృష్ణుడు బోధించి జగద్గురువయ్యాడు.

*(25ab)* రాముడు నడిచినట్లు - కృష్ణుడు ఉపదేశించినట్లు మనం నడవాలి.

***(26a)*** **ఇతరుల సాయంతో రాముడు అధర్మాన్ని అణిచి ధర్మాన్ని స్థాపించాడు.**

***(26b)*** **ఇతరులకు సాయపడి కృష్ణుడు అధర్మాన్ని అణిచి ధర్మాన్ని స్థాపించాడు.**

***(27a)*** **'రామ' అనే రెండక్షరాలు ఎంతో సౌమ్యమైనవి పలకటానికి తేలికైనవి.**

***(27b)*** **'కృష్ణ' అనే రెండక్షరాలు సంయుక్తాక్షరాలు. ఒత్తులతో పలకాలి.**

***(28ab)*** **రాముడు నీల మేఘ శ్యాముడైతే కృష్ణుడూ నీలమేఘశ్యాముడే. ఇద్దరూ సర్వవ్యాపక పరమాత్మకు ప్రతిరూపాలే.**

***(29a)*** **రామాయణంలో పుత్రకామేష్ఠి యాగం చేసి దశరధుడు పుత్ర సంతానాన్ని పొందితే –**

***(29b)*** **భారతంలో ద్రుపదుడు పుత్రకామేష్ఠి చేసి పుత్రికా పుత్రులనిద్దరినీ పొందాడు.**

***(30a)*** **సీత అయోనిజ - భూమినుండి.**

***(30b)*** **ద్రౌపది అయోనిజ అగ్నినుండి.**

*(31a)* దొంగతనం (సీతను) వల్ల రామాయణ యుద్ధం.

*(31b)* జూదం వల్ల భారత యుద్ధం.

*(32a)* రామునికి దూరమైపోయి సీత దుఃఖాన్ని అనుభవించింది.

*(32b)* భర్తల ఎదుటనే ద్రౌపది గొప్ప కష్టాన్ని - దుఃఖాన్ని అనుభవించింది.

*(33a)* రామాయణంలో పుష్పక విమానం కనిపిస్తే,

*(33b)* భారతంలో ఉపరిచరవసువు విమానం కనిపిస్తుంది.

*(34a)* విశ్వామిత్రయాగాన్ని రామ లక్ష్మణులు సంరక్షిస్తే –

*(34b)* భారతంలో ధర్మజ రాజసూయ యాగాన్ని నిర్విఘ్నంగా నిర్వర్తింపజేశాడు శ్రీకృష్ణుడు.

*(35a)* శ్రీరామునికి యౌవరాజ్య పట్టాభిషేకం అనటంతోనే ప్రకంపన - పుట్టింది రామాయణంలో.

*(35b)* ధర్మరాజుకు యౌవరాజ్య పట్టాభిషేకం అనటంతో ప్రకంపన - పుట్టింది భారతంలో.

*(36a)* 3 రాజ్యాలకి సంబంధించినది రామాయణం.

*(36b)* ఒకే రాజ్యానికి సంబంధించినది భారతం.

*(37a)* రామునిది అయోధ్య. అయోధ్య అంటే యుద్ధం లేని చోటు అని అర్థం.

*(37b)* కృష్ణునిది ద్వారక. ద్వారక అంటే భగవంతుని చేరుకొనే ద్వారం అని.

*(38a)* శ్రీరాముని అరణ్యవాసం కేవలం సీతా లక్ష్మణులతోడుతోనే.

*(38b)* పాండవుల అరణ్యవాసం ఎందరో అనుచరులు - సేవకులతో కలసి -

*(39a)* రాముడు సోదరుల కన్నా గొప్ప వీరుడు - గొప్పవాడు.

*(39b)* ధర్మరాజు కన్నా సోదరులే గొప్ప వీరులు - అందరికీ ఒక్కో ప్రత్యేకత.

*(40a)* రావణ సోదరుడు విభీషణుడు రాముని పక్షంలో యుద్ధం చేయగా

*(40b)* పాండవుల సోదరుడు కర్ణుడు దుర్యోధన పక్షాన యుద్ధం చేశాడు.

***(41a)*** **శ్రీరాముని అరణ్యవాసం ఎలా జరుగుతున్నదీ పట్టించుకోలేదు కైక గాని - భరతుడు గానీ -**

***(41b)*** **పాండవుల అరణ్య అజ్ఞాత వాసాలను భగ్నం చెయ్యటానికి, కష్టపెట్టటానికి ప్రయత్నించాడు దుర్యోధనుడు.**

***(42a)*** **రామాయణ యుద్ధం మానవులకు దానవులకు మధ్య – (రామాయణంలో అన్నదమ్ముల మధ్య కూడా యుద్ధం జరిగింది (వాలి సుగ్రీవుడు))**

***(42b)*** **భారత యుద్ధం అన్నదమ్ముల మధ్య**

***(43a)*** **రావణుడు సీతనెత్తుకెళ్తే**

***(43b)*** **సైంధవుడు ద్రౌపదినెత్తుకెళ్ళాడు, కీచకుడు ద్రౌపది వెంటబడ్డాడు**

***(44ab)*** **అమావాస్యతో ప్రారంభం/ముగింపు.**

***Website : WWW.SRICHALAPATHIRAO.COM***

***Email : care@srichalapathirao.com***

***Contact : +91 88855 39770 / +91 98862 65225***

## Audio CD, Video DVD, Book రూపములలో అందుబాటులో గలవు

*I. మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, వనపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, ...; జీవనసత్యాలు, ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది, కర్ణుడు, ప్రశ్నలు - సమాధానములు; శాంతిపర్వం విశేషాలు :*

*II. ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, ప్రశ్నలు - సమాధానములు;*

*III. ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి*

*IV. శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు*

*V. ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, ముక్తిక మొ||వి.*

*VI. భక్తి: శ్రీమద్భాగవతం, శ్రీనారద భక్తి సూత్రములు, శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి- గజేంద్ర మోక్షం, కుచేలోపాఖ్యానం.*

*VII. బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు*

*VIII. గురువు : గురువు యొక్క అవసరము, ఆషాడ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క*

**ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం**

***IX. సాధనలు : పరమార్థ సాధనలు, సమాధి అభ్యాసం***

***X. ఇతర గ్రంథములు : మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్థ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సో2హం భావన ద్వారా ముక్తి, వినాయక చవితి, విఘ్నేశ్వర గాధ వెనుక ఆధ్యాత్మిక రహస్యం, దసరా పండుగ వెనుక ఆంతర్యం.***

***XI. మరెన్నో ఇతర గ్రంథములు***